# అభివృద్ధిని చూసి ఆదరించండి

- సంక్షేమం చేరని ఇల్లు లేదు
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు
- స్పీకర్ పోచారానికి ఏకగ్రీవ తీర్మానాల వెల్లువ



చిక్కడ్‌పల్లిలో ఏకగ్రీవ తీర్మాన పత్రాలు అందజేస్తున్న ముదిరాజ్‌లు, ముస్లింలు

రుద్రూర్, నవంబర్ 6 : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు నాయకులను ఆదరించాలని బీఆర్‌ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. రుద్రూర్ మండలంలో సోమవారం ప్రచారం చేపట్టారు. అంబం గ్రామంలో పోచారం శ్రీనివాసరెడ్డికి బైక్‌ర్యాలీ, మంగళహారతులతో స్వాగతం పలికారు. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించారు. నోటు కోసం ఓటును అమ్ముకోవద్దని, సంక్షేమానికి పట్టం కట్టాలని అన్నారు. అంబంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యురాలు స్వచ్ఛందంగా పోచారం శ్రీనివాసరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అంబం గ్రామానికి చెందిన పోచారం సన్నిహితుడు ఐ.సాయిలు కుమార్తె సుష్మ మాట్లాడుతూ.. ఇలాంటి నాయకుడు ఉండడం బాన్సువాడ నియోజకవర్గ ప్రజల అదృష్టమని, వేరే జిల్లాల్లో ఉన్న బీఆర్‌ఎస్ నాయకులు పోచారం శ్రీనివాసరెడ్డి చేసినంత అభివృద్ధి చేయలేదని, ఈ నాయకుడిని వదులుకుంటే అభివృద్ధిని అడ్డుకున్నట్లే అని తెలిపారు. అక్బర్‌నగర్‌లో బీసీ, మైనార్టీ, అంబేద్కర్ కాలనీలకు చెందిన ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేసి మేమంతా పోచారం వెంట ఉంటామని హామీ ఇచ్చారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. రాణంపల్లి, చిక్కడ్‌పల్లి, రాయకూర్, రాయకూర్ క్యాంపు, సిద్దాపూర్, సులేమాన్ నగర్ గ్రామాల్లో పర్యటించారు. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గంగారాం, ఎంపీపీ సుజాత, వైస్ ఎంపీపీ సాయిలు, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, మండల కార్యదర్శి బాలరాజు, విండో మాజీ అధ్యక్షుడు పత్తి రాము, విండో చైర్మన్ సంజీవ్‌రెడ్డి, సర్పంచులు భాగ్య, గంగామని, రోజా, పుష్పలత, గంగారాం, లక్ష్మణ్, నిర్మల, ఖాదర్, ఎంపీటీసీలు సావిత్రి, హన్మంత్‌రావు, పార్టీ గ్రామాధ్యక్షులు మోహన్, హన్మాండ్లు, పోశెట్టి, హబీబ్, సీనియర్ నాయకులు సంజీవ్, రామాగౌడ్, పెద్ద హన్మంతు, గోపాల్, లాల్‌మహ్మద్, రాములు ఉన్నారు.

**జోరందుకున్న ఎన్నికల ప్రచారం**

బాన్సువాడ రూరల్/బాన్సువాడ/నస్రుల్లాబాద్/కోటగిరి, నవంబర్ 6 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని కొయ్యగుట్ట, బోర్లం క్యాంపు, హన్మాజీపేట్, ఇబ్రహీంపేట్, తిర్మలాపూర్, బోర్లం, కొల్లూరు, దేశాయిపేట్ తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఎంపీపీ దొడ్ల నీరజ, జడ్పీటీసీ పద్మ, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌నాయక్, రాజేశ్వర్ గౌడ్, బుడ్మి సొసైటీ మాజీ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, హకీం, నాయకులు ప్రశాంత్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, కొండ శ్రీశైలం, పీర్యానాయక్, రతన్, భీంసింగ్, శ్రీనివాసరెడ్డి, దేవేందర్‌రెడ్డి, సాయిలు, సుభాష్, గోపన్‌పల్లి సాయిలు, జలీల్, మైబూబ్, హైమద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ పట్టణం ఐదో వార్డులోని డబుల్‌బెడ్ రూం కాలనీలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.నస్రుల్లాబాద్ మండలంలోని బస్వాయిపల్లి, నస్రుల్లాబాద్, మైలారం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకే ఓటు వేసి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, ఎంపీపీ పాల్త్య విఠల్, నాయకులు ప్రతాప్ సింగ్, శ్యామల, కంది మల్లేశ్, మోహన్, భానుప్రకాశ్, ప్రభాకర్ రెడ్డి, కలీల్, సాయిరాం యాదవ్, కర్ణం భాస్కర్ పాల్గొన్నారు.

కోటగిరిలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బీసీ కాలనీలో కూడా ప్రచారం చేశారు. కోటగిరి విండో చైర్మన్ కూచి సిద్దూ, సైలంపూర్ హౌగిరావుపటేల్, పార్టీ గ్రామ అధ్యక్షుడు అనిల్ కులకర్ణి, వార్డు సభ్యులు దయానంద్, విజయ్, కన్నం సాయిలు, పాల గంగారాం, లాలయ్య, దినేశ్ పాల్గొన్నారు.

**లక్ష్మీ పుత్రుడిని లక్ష మెజారిటీతో గెలిపించుకోవాలి**

బాన్సువాడ టౌన్, నవంబర్ 6 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాన్సువాడలోని 6, 7వ వార్డుల్లో సోమవారం స్థానిక నాయకులు, కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారంలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ దుద్దాల అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఏర్వాల కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, స్థానిక కౌన్సిలర్లు సరిత, లింగమేశ్వర్, కిరణ్ కుమార్, బీఆర్‌ఎస్ బాన్సువాడ పట్టణం మహిళా అధ్యక్షురాలు అనిత, ప్రధాన కార్యదర్శి ప్రతిమారెడ్డి, యూత్ అధ్యక్షుడు యూనుస్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రాజు, నర్సగొండ, రమేశ్, శివ, శివసూరి, మహేందర్, విఠల్‌రెడ్డి, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో ప్రచారంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి



పోచారం శ్రీనివాసరెడ్డికి డప్పులతో స్వాగతం పలుకుతున్న అంబం గ్రామస్తులు









కొయ్యగుట్ట తండా, నస్రుల్లాబాద్ మండలం బస్వాయిపల్లి గ్రామంలో, బాన్సువాడలోని ఐదో వార్డులో, కోటగిరి ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చందూర్, నవంబర్ 6 : మండల కేంద్రంలోని శ్రీసాయి విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న గుర్ల సుమంత్ యాదవ్, దొండే జ్ఞాన వికాస్ అనే విద్యార్థులు రాష్ట స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనపర్చారు. ఈ నెల 4, 5వ తేదీల్లో నిర్వహించిన పోటీల్లో నిజామాబాద్ జట్టు ఓవరల్ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నది. సర్పంచ్ సాయిరెడ్డి, శ్రీసాయి విద్యాలయం అధినేత ఉప్పల మధు, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. తమను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వర్నిలో భారీ వర్షం

వర్ని/చందూర్, నవంబరు 6 : వాతావరణ శాఖ ముందే హెచ్చరించిన ప్రకారం వర్ని, చందూర్‌తోపాటు గ్రామాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు వర్షం ఏకధాటిగా కురిసింది. దీంతో అక్కడక్కడ రైతులు ఎండబెట్టిన ధాన్యం తడిసిపోయింది. చందూర్‌లో వరి కోతలు 70 శాతం పూర్తి కాగా 30 శాతం మిగిలి ఉన్నాయని రైతులు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

బాన్సువాడ, నవంబర్ 6 : పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సీడీపీవో కళావతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని స్టాక్, చిన్నారుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో టీచర్ మహాదేవిని అభినందించారు. సీడీపీవో వెంట సూపర్‌వైజర్ సౌభాగ్య ఉన్నారు.

ఆజ్ కీ తస్వీర్



## కుదెం వద్దు సారూ..
## మా ఓటు మీకే వేస్తాం

మా పల్లెల గింతగానం పనులు జేసినావ్‌సారూ.. నువ్వేం కుదెం(రంది) వెట్టుకోకు సారూ.. మా ఓట్లు అన్నీ మీకే వేస్తాం. మా గరీబోళ్లకు ఏం కావాలో తెలుసుకొని అడగక ముందే అన్ని ఇస్తున్నావ్.. ఎలక్షన్ల నువ్వేం కుదెం చేయకు సారూ మల్ల నువ్వే గెలుస్తావ్ పోచారం సారూ అంటూ జల్లాపల్లిఫారానికి చెందిన లచ్చమ్మ ఆనంద బాష్పాలతో ఆశీర్వదించింది.

– కోటగిరి, నవంబర్ 6

## నేడు కోటగిరి మండలంలో స్పీకర్ పోచారం ఎన్నికల ప్రచారం

బాన్సువాడ, నవంబర్ 6 : బీఆర్‌ఎస్ పార్టీ బాన్సువాడ నియోజక్వర్గ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం కోటగిరి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9 గంటలకు గన్నారం, 10 గంటలకు లింగాపూర్, 11 గంటలకు శ్రీనివాసకాలనీ, 12 గంటలకు బస్వాపూర్, ఒంటి గంటకు అడకాస్‌పల్లి, 2 గంటలకు నాగేంద్రపురం క్యాంపు, 3 గంటలకు దేవుని గుట్ట తండా, 4 గంటలకు కొత్తపల్లి, 5 గంటలకు ఎక్లాస్‌పూర్ క్యాంపు, 6 గంటలకు ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

## బాన్సువాడలో గంజాయి పట్టివేత

బాన్సువాడ, నవంబర్ 6 : బాన్సువాడలోతోపాటు పిట్లం, సంగారెడ్డి జిల్లాలోని మారడి గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తుల నుంచి మూడు కిలోల 200 గ్రాముల ఎండు గంజాయిని సోమవారం స్వాధీనం చేసుకున్నట్లు బాన్సువాడ ఎక్సైజ్ సీఐ యాదిరెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ చేపల మార్కెట్‌లో రాజు, వెంకటేశ్ నుంచి 300 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. వీరిని విచారించగా, సంగారెడ్డి జిల్లాలోని మారడి గ్రామానికి చెందిన బాలప్ప నుంచి తీసుకువచ్చినట్లు తెలిపారు. మారడి గ్రామంలో బాలప్ప ఇంట్లో తనిఖీలు చేయగా 200 గ్రాముల ఎండు గంజాయి లభించిందన్నారు. అతడిని విచారించగా పిట్లంలోని ఇబ్రహీం అనే వ్యక్తి వద్ద తనిఖీలు చేయగా రెండు కిలోల 700 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రాజు, వెంకటేశ్, ఇబ్రహీం, బాలప్పను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చిన దృష్ట్యా దేశాయిపేట్, నస్రుల్లాబాద్, బాన్సువాడలో నాలుగు బెల్టు షాపులుపై దాడులు చేసినట్లు సీఐ తెలిపారు.